భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

21, సెప్టెంబర్ 2025, ఆదివారం | భారత్ సమాచార్

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



భారత్ సమాచార్.నెట్, సిద్దిపేట జిల్లా : తెలంగాణ ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి తూప్రాన్‌కు చెందిన కాయతి లక్ష్మణ్‌కు చెందిన రూ. 1,75,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా నర్సారెడ్డి గారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనారోగ్యం, ఇతర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఈ నిధి ద్వారా ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, బొల్లునాగులు ముదిరాజ్, చెంచలపు యాదగిరి ముదిరాజ్, ఎండి ఆసిఫ్, జింక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని కథనాలు :

తూప్రాన్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

© 2025 Bharath Samachar 